6వ పాఠం మే 2-8

# ప్రార్థన యోధులు

## సబ్బాతు మధ్యాహ్నము మే 2

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : దానియేలు 2:20-23, దానియేలు 6:10, ఆది 5:22-24; నిర్గమ 33:15-23; నిర్గమ 32:31, 32.**

**కంఠతవచనం: "యెహోవా నా మొరను నా విన్నపములను ఆలకించియున్నాడు. కాగా నేనాయనను ప్రేమించుచున్నాను. ఆయన నాకు చెవియొగ్గెను. కావున నా జీవితకాలమంతయు నేనాయనకు మొఱ్ఱపెట్టుదును" (కీర్తన 116:1,2).**

నీ స్నేహితునితో గాని, నీ భర్తతో గాని లేక నీ భార్యతో గాని మాట్లాడకుండా ఉన్నట్లయితే ఏమి సంభవిస్తుందనుకొనుచున్నావు? మీ మధ్యనున్న బాంధవ్యము చెడిపోవుటయే కాకుండా ప్రమాదములో పడే పరిస్థితులు ఏర్పడును. అవును కదా! అదే విధముగా దేవునితో నీకున్న బంధుత్వము బలముగా వుండుటకు ప్రార్థనకు ఒక ప్రాధాన్యమైన పాత్ర వున్నది. ప్రార్థన అనునది ప్రాముఖ్యమైన అలవాటైయున్నది. ఎల్లప్పుడు లేక తరచుగా ప్రార్థించని యెడల మనము ప్రభువు చెంత నుండి దూరముగా చెదరిపోయే పరిస్థితి త్వరలోనే సంభవించవచ్చును.

బైబిలులో ప్రార్థించిన మనుష్యుల యొక్క జీవితాలను గురించి నేర్చుకొనవచ్చును. దేవునితో వారికున్న బాంధవ్యమును, వారు చేసిన ప్రార్థనలు ఏవిధముగా మార్చివేసెనో అనే విషయాన్ని మనము తెలుసుకొనవచ్చును. మనము ఏవిధముగా ప్రార్థించాలి? వేటి కొరకు ప్రార్థించాలి అనే విషయమును వారి వృత్తాంతములు మనకు బోధిస్తాయి. వారి ప్రార్థనల ద్వారా ఇతరుల యొక్క జీవితాలు ఏవిధముగా మార్పు చెందెనో వారి వృత్తాంతముల ద్వారా నేర్చుకొనగలము. తప్పనిసరిగా మన ప్రార్థన జీవితము మనలో మార్పు తీసుకొనిరావడమే కాకుండా ఇతరుల జీవితాలలో మార్పుతీసుకొనివచ్చును.

ప్రార్థనకు సంబంధించిన అంశము చాలా పెద్దది. రాబోవు రెండు వారములలో ప్రార్థన గురించి మనము నేర్చుకొనే దానితో పాటు ఇంకా చాలా విషయాలు నేర్చుకొనవలసియున్నది. బైబిలులో పేర్కొనబడిన మనుష్యుల నుండి ఈ వారము కొన్ని ముఖ్య పాఠాలను నేర్చుకొందుము. ప్రార్థన ద్వారా దేవునితో బలమైన బంధుత్వమును నిర్మించుకొనవచ్చును అని వారి ప్రార్థనలు మనకు చూపించును. బైబిలులో మనము కనుగొనే ప్రార్థన యోధుల జీవితముల ద్వారా ఇంకా ఏమి నేర్చుకొనగలము?

– మే 9, సబ్బాతుదినమున ఈవారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం మే 3

## దానియేలు దేవుని యెడల ప్రభు భక్తి గలవాడు (దానియేలు 2:20-23)

బైబిలులో పేర్కొనబడిన మహా బలమైన వీరులలో దానియేలు ఒకడు. దానియేలు 1లో మనము ఈ విధముగా చదువుచున్నాము. " రాజు భుజించు భోజనమును, పానము చేయు ద్రాక్షా రసమును పుచ్చుకొని తన్ను అపవిత్రపర్చుకొన కూడదని దానియేలు ఉద్దేశించి, తాను అపవిత్రుడు కాకుండునట్లు వాటిని పుచ్చుకొనకుండా సెలవిమ్మని నపుంసకుల యధిపతిని వేడుకొనిరి. (దానియేలు 1:8) దేవుని యెడల ప్రభు భక్తిని చూపించాలని వారు ఎన్నిక చేసుకొనినందున దేవుడు దానియేలుకు అతని ముగ్గురు స్నేహితులకు సహాయపడెను (దానియేలు 1:17) దానియేలు జ్ఞాన వివేకములు గలవాడు (దాని 1:20; దాని 2:14,21,23,48) దేవుని ఆత్మ దానియేలు నందుండెను (దాని 4 : 9, 18; దాని 5:14, దాని 6:3) దేవునికి దానియేలు బహు ప్రియుడు (దానియేలు 9:23, దానియేలు 10:11)" దేవునితో దానియేలు బహు బలమైన బాంధవ్యము ఉన్నట్లు పైన పేర్కొనిన అన్ని విషయాలు సూచించుచున్నవి.

దానియేలు 2 ప్రకారము రాజైన నెబుకద్నెజరు బబులోనులో వున్న జ్ఞానుల నందరిని సంహరింపవలెనని రాజు దేహ సంరక్షకులయధిపతికి ఆజ్ఞ ఇచ్చెను. అటువంటి పరిస్థితిలో దానియేలు దేవుని యొక్క కటాక్షము కొరకు ప్రార్థించెను. (దాని 2:18) రాజు యొక్క కలలోని రహస్యములు బయలుపరచమని దానియేలు దేవునిని వేడుకొనెను. దానియేలుకు దేవుడు రాజు యొక్క కలను చూపించినప్పుడు తక్షణమే దానియేలు ప్రార్థించి ఆయనకు వందనములు సమర్పించెను.

**దానియేలు ఎందుకు ప్రార్థించెను? అతని ప్రార్థన నుండి మనము ఏమి నేర్చుకొనగలము? జవాబు కొరకు దానియేలు 2:20–23 చదువుడి.**

సంవత్సరాలు గడిచిపోవుచున్న కొలది బబులోను సామ్రాజ్యమును వివిధ రాజులు అనేక మంది పరిపాలనను కొనసాగించిరి. ఆ రాజులందరి క్రింద దానియేలు సేవచేసెను. "ఈ దానియేలు అతిశ్రేష్టమైన బుద్ధి గలవాడై ప్రధానులలోను ఆధిపతుల లోను ప్రఖ్యాతి నొందియుండెను గనుక రాజ్యమంతటి మీద అతని నియమింపవలెనని రాజు ఉద్దేశించెను. (దానియేలు 6:3) దానియేలు రాజును మోసము చేయలేదు (దానియేలు 6:4) రాజు దానియేలును అధిపతిగా నియమించి నందున చాలా మంది ప్రజలు ఓర్వలేక దానియేలు యెడల అసూయపడిరి. (దానియేలు 6: 5–9) అయితే దానియేలు మాత్రము దేవుని యెడల తన ప్రభు భక్తిని కనుపరచెను. అతడు దేవునిని ప్రార్థించుట మానలేదు. దుర్మార్గులైన ఇతర అధికారులకు దానియేలు భయపడలేదు.

**దానియేలు గురించి దాని 6:10, 11 ఏమి చెప్పుచున్నది?**

కష్ట సమయాలలో దానియేలు ప్రార్థించేవాడు. దానియేలు కనుపర్చిన ప్రార్థన జీవితమును సాకుగా చూపించి అతని చంపి వేయాలని కుట్రలు పన్నేవారు. అయితే

దానియేలు మాత్రము తాను దేవునికి ప్రార్థన చేయుట మానలేదు. తెరువబడియున్న కిటికీ యొద్ద తన నివాసములో రోజుకు మూడు పర్యాయములు ప్రార్థించేవాడు. ఎల్లప్పుడు దేవునికి స్తుతులు చెల్లించి ఆయన కృప కొరకు వేడుకొనేవాడు.

**మనము దేవునికి ప్రార్థన చేయకుండా ఆగిపోవుటకు సరియైన కారణము లేదని దానియేలు యొక్క వృత్తాంతము మీకేమి సూచించుచున్నది?**

**సోమవారం** **మే 4**

**మన మోకాళ్లని ప్రార్థించవలెను (దాని 6:10)**

మన జీవితములలో ఏదైనా పొరపాటు జరిగినప్పుడు అనేకులు ఎవరో ఒక స్నేహితునికి చెప్పుకుంటాము. మనయొద్ద ఏదైనా సంతోష వార్త వున్నపుడు ఎవరో ఒకరితో దానిని పంచుకుంటాము. అదేవిధముగా దేవునితో కూడా చేయగలము. స్నేహితునితో మాట్లాడినట్లు ప్రార్థన ద్వారా దేవునితో మాట్లాడవచ్చు ను. – ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు పుట 93.

ప్రార్థన మనలను దేవునితో జతచేసి ఉంచగలదు. ప్రార్థించినప్పుడు మనము దేవునికి చెందిన వారమని సాతానుకు చూపిస్తున్నాము. ఉదయముననే ప్రార్థించుటకు మోకాళ్ళూనినప్పుడు ఈ దినమున దేవునిని ఎంచుకొని యున్నామని మన ప్రార్థన ఒక ప్రకటనగా వుంటుంది. ప్రార్థించినపుడు దేవుడు మన ప్రక్కకు దేవదూతలను పంపిస్తాడు. మనలను సాతాను నుండి రక్షించి బలవంతులనుగా చేయును. (కీర్తన 91)

మోకరించినపుడు గర్వములేని మన ఖాళీ హృదయములను దేవునికి చూపిస్తున్నాము. వాస్తవానికి ఒక కుర్చీలో కూర్చొని లేక పడక మీద పరుండి ప్రార్థించవచ్చును. అయితే మోకరిల్లి ప్రార్థించినపుడు మన హృదయములతో దేవునిని సేవించుటకు సిద్ధముగా వున్నామని చూపించినట్లవుతుంది. దేవుని పిల్లల మనియు భూమ్యాకాశములు దేవుని స్వాధీనములో వున్నవని మన దేహములు మరియు మన మాటలు ప్రకటించుచున్నవని అర్థము.

**దానియేలు 6:10, లూకా 22:41, అపొ.కా. 7:60; 9:40 మరియు అపొ. కా. 20:36 చదువుడి. మోకాళ్ళూని ప్రార్థించిన మనుష్యులను గూర్చి ఈ వాక్యాలేమి చెప్పినవి?**

బైబిలు కాలములలో మనుష్యులు ప్రార్థించేటప్పుడు తరచుగా నిలువబడి ప్రార్థించేవారు. (2వ దిన వృత్తా 20:5, 6, 13, 1 సమూయేలు 1:26; యోబు 30:20, లూకా 18:11,13) ఒకచోట కూర్చొని ప్రార్ధనచేసిన మనుష్యులను బైబిలు మనకు ఉదాహరణలుగా చూపించుచున్నది. (2 సమూ 7:18) కొందరు ఇతర ప్రజలు వారి ముఖములను నేలపై పెట్టి ప్రార్థించిన విషయాన్ని కూడా బైబిలు పేర్కొనుచున్నది. (1 రాజులు 1:47, మార్కు 14:35)

మీరు ఏరీతిగా ప్రార్థించుచున్నారు? మోకరిల్లి గాని లేక నిలువబడి గాని ప్రార్థించమని బైబిలు ఆజ్ఞాపించుట లేదు. అయితే ప్రార్థించేటపుడు మన దేహముతో ఏమి చేస్తున్నామో అది ముఖ్యము. ఏ విధంగా ప్రార్థించుచున్నామో అది మన హృదయములోని భావములను చూపించును. కొందరు మోకరించలేరు. అందువలన వారికి మన హృదయముల యొక్క

స్థితి ఏ విధముగా వున్నది అనునది ఈ విషయములో ప్రాముఖ్యమైనది. ఒకవేళ నీవు ఇంతవరకు మోకరించి ప్రార్థించుట లేదేమో. అయితే నీవు ఇక నుండి ఆ విధముగా ఎందుకు చేయకూడదు? మోకరిల్లి ప్రార్థించుట ద్వారా దేవునితో నీ సమయము ఏవిధముగా మార్పు చెందును?

**"అన్ని సమయాలలో మనము ప్రార్థించవలెను' అని బైబిలు మనలను ఆహ్వానించుచున్నది. (1 థెస్స 5:17) దేనికైనను సంసిద్ధముగా ఉండాలి. నిరంతరము ప్రార్థన చేయుము' (రోమా 12:12) నేడు నీవు నిలువబడి కూర్చుని, పండుకొని లేక నడుచునపుడు ప్రార్థించిన యెడల నీవు ఒక స్నేహితునితో మాట్లాడుచున్నట్లు దేవునితో మాట్లాడుము. ఇప్పుడే నీవు ప్రార్థించుట ఆరంభించు.**

## మంగళవారం మే 5

## హనోకు దేవునితో నడచుచు మాట్లాడెను. (ఆది కాండము 5:22-24)

**ఆది కాం 5:22-24 నుండి హనోకు గురించి మనకు ఏమి తెలుసు?**

హనోకు యొక్క జీవితమును గురించి బైబిలు మనకు ఎక్కువగా వివరించుటలేదు. అయితే హనోకు దేవుని సంతోష పెట్టుటకు 300 సంవత్సరాలు జీవించెనని మనకు తెలుసు. అటు తరువాత తనతో వుండుటకు హనోకును దేవుడు పరలోకమునకు తీసుకొని పోయెను గనుక అతడు లేకపోయెను లేక కనబడకపోయెను. ఈ భూమి మీద జరుగుచున్న అన్ని విషయాలకన్నా తనకు దేవుడే ప్రాముఖ్యమని హనోకు యొక్క జీవితము చూపించెను.

బైబిలు మనలను ఏమి చేయమని చెప్పుచున్నదో ఆ విధముగానే హనోకు అన్ని సమయములలో దేవునికి ప్రార్థన చేస్తూ ఉండేవాడు. (రోమా 12:12) ప్రతి దినము హనోకు యొక్క విశ్వాసము దేవునితో అతనికున్న బాంధవ్యము బలముగా వృద్ధి చెందినది. అదే సమయములో ఈ భూమి మీదున్న మనుష్యులు అంతకంతకు దుర్మార్గులుగా తయారైరి. హనోకుకు దేవునితో ఒక సజీవ సంబంధమున్నది. అందుచేత అతడు దేవుని సేవలో ఎదుగుచుండెను.

హనోకు తన సంపూర్ణ జీవిత కాలము దేవునిని సేవించుచునే ఉన్నాడు. హనోకు ఎల్లప్పుడూ ప్రార్థిస్తూ వుండేవాడు. ఎక్కువ పని కలిగినప్పుడు ఎక్కువగా ప్రార్థించేవాడు. ప్రజలతో తన సమయమును గడిపేవాడు. దేవుని గూర్చి బోధించేవాడు. అతని జీవితము సజీవ మాదిరిగా వుండెను. ప్రజలకు సహాయపడిన తరువాత ఏకాంతముగా తన సమయమును దేవునితో గడిడేవాడు. దేవుని గూర్చి ఎక్కువ తెలుసుకోవాలనే ఆశ కలిగినవాడు హనోకు. అట్లా దేవునితో గడిపి దేవునివలె కనిపించడము ఆరంభించెను. దేవునిని గౌరవించిన ప్రజలకు సహితయు హనోకు దేవుని వంటి వాడుగా కనిపించెను. జనులు ఆయనను చూచి ఆశ్చర్యపడేవారు. -ఎలెన్ జి వైట్ పితరులు మరియు ప్రవక్తలు, పుటలు 86,87.

మనలను ప్రజల నుండి వేరైపోయి ఏకాంతముగా ఒక గుహలో జీవించమని దేవుడు మనలను అడుగుటలేదు. అలా గడిపితే మన ఉనికి ఎవరికీ ఉపయోగపడదు. అవును

కదా! అయితే మనము హనోకు యొక్క మాదిరిని అనుసరించవచ్చును. ఇతర ప్రజలకు సహాయ పడుతూ మిక్కిలి పని కలిగియుండవచ్చు. చుట్టు ప్రక్కలున్న జనుల అవసరములేమిటని తెలుసుకొనవచ్చు. అయితే మన హృదయాలలో యేసు జీవించినట్లు ఆయనను అనుమతించవలెను. అనుదినము మనము దేవుని ప్రార్థించవలెను. యేసుతో జీవిస్తూ ప్రార్థించినచో ఇతర ప్రజలకు దేవుడు తన ప్రేమను మనలో చూపించును.

మనము ఎక్కడైనా ఏ సమయంలోనైనా ప్రార్థించవచ్చు. ఎక్కడున్నా దేవుడు చూడగలడు, వినగలడు. (కీర్తన 139:7-12) దేవునికి మనము హృదయముతో మొఱ్ఱపెట్టగా ఆయన ఎల్లపుడూ ఆలకించును. (విలాప 3 : 55-57 చదువుడి) మన హృదయములో ప్రార్థించుకొనవచ్చు. కొన్నిసార్లు మన హృదయముతో ప్రార్థించుకునేటప్పుడు తలంపులు లేక వాక్యములు ముగించలేకపోవచ్చును. ఏమి అడగాలో ఆలోచించలేక ఇబ్బంది పడొచ్చు. అయితే దేవుడు నిజమైనవాడని గుర్తుచేసుకుంటాము. ఆయన వినగలిగే దేవుడు. ప్రార్థించినప్పుడు ఆయనతో ప్రాముఖ్య విషయమొకటి మాట్లాడుచున్నామని తెలియపరుస్తున్నాము.

**మీరు నేడు మీ పనిని చేయునపుడు ఎక్కడ ప్రార్థిస్తారు? మీ ప్రార్థనలో యేసుతో మీరు ఏమి చెప్పబోవుచున్నారు?**

## బుధవారం — మే 6

## మోషే ఒక పరిశుద్ధ నాయకుడు (నిర్గమ 33:15-23)

నిశ్చయముగా హనోకు తన హృదయములో దేవునికి చాలా దగ్గరగా జీవించెను. మోషే కూడా హనోకు వలెనే తన హృదయములో దగ్గరగా జీవించెను. ఈ విషయములో హనోకును గూర్చి కన్నా మోషే విషయములో మనకు ఎక్కువ సమాచారము అందుబాటులో వున్నది. మోషే దేవునితో మాట్లాడిన అనేక వృత్తాంతములను చదువవచ్చును. మోషే యొక్క జీవితములో అతి ప్రాముఖ్యమైన భాగమును అనగా దేవునితో ఆయనకున్న బాంధవ్యమును బైబిలు మనకు మరల మరల చూపించుచున్నది. మోషే ఎల్లప్పుడు దేవునితో మాట్లాడుతూ ఉండెడివాడు. ఒక నాయకుడుగా మోషే విజయవంతుడయ్యాడంటే అతడు దేవునితో మాట్లాడడమే దానికి రహస్యము లేక కారణము.

**నిర్గమ 33:15-23లో యెహోవాకును మరియు మోషేకును మధ్య జరిగిన సంభాషణను చదువుడి. దేనిని గురించి వీరు మాట్లాడుకొనెను? ఈ సంభాషణ ఎక్కడ జరిగింది?**

నీ మనస్సులో నీవు మోషేగా ఊహించుకో. నీవు దేవునితో మాట్లాడుచున్నావు. మోషే ఏమి భావించెను? ఏమి చూచెను? ఏమి వినియుంటాడని నీవనుకొనుచున్నావు? ఈ విధమైన వ్యక్తిగత రీతిలో ఇశ్రాయేలీయులు దేవునితో మాట్లాడుటకు ఇష్టపడి యుండరని నీవు అనుకొనుచున్నావు. మోషే దేవుని యొద్దకు వెళ్ళి ఆయనతో మాట్లాడి, తిరిగి వచ్చినప్పుడు దేవుడు ఏమి చెప్పెనో ఆ విషయమును వారికి వివరించమని వారు మోషేను అడిగిరి.

(నిర్గమ 20:18-21) మోషే ప్రార్థించిపుడు అతడు దేవుని సలహా కొరకు అడిగెను. ఇశ్రాయేలీయులు దేవుని యొద్ద నుండి సహాయము పొందుట కొరకు కూడా మోషే ఆయన యొద్దకు వెళ్లెను.

**తన కుటుంబ సభ్యులకు సహాయము కొరకు మోషే రెండు పర్యాయములు దేవుని యొద్దకు వెళ్ళెను. ప్రతి వృత్తాంతములోను ఏమి సంభవించినది? సహాయము కొరకు మోషే దేవుని యొద్దకు వెళ్ళియుండకపోతే ఏమయ్యేడిది? ఆ రెండు వృత్తాంతములు ఏవిధంగా ముగింపునకు వచ్చెనో వివరించుము.**

అహరోను యొక్క వృత్తాంతము (నిర్గమ 32:1-14, 31-34, ద్వితీయో 9:20

మిర్యాము యొక్క వృత్తాంతము (సంఖ్యా 12:13 ........................................

మోషే యెడల మిర్యాము అసూయపడెను. అతని యెడల ఆమె యొక్క అల్పబుద్ధిని చూపించెను. అసహ్యముగా మాట్లాడెను. అహరోను మరియు మిర్యాము ఇద్దరిని మోషే క్షమించెను. తన సోదరిని స్వస్థపర్చమని మోషే దేవునికి మొరపెట్టెను. దేవుడు పాపులను ఏవిధముగా ప్రేమిస్తాడో, క్షమిస్తాడో తెలియపర్చుటకు ఈ వృత్తాంతము శక్తివంతమైన ఉదాహరణగా నిలిచెను.

**మత్తయి 5:44, కొలస్సీ 3:13 చదువుడి. నీవేమి చేయాలని ఈ వాక్యాలు సూచించుచున్నవో వాటిని చేయుటకు నీవెట్లు నేర్చుకొనగలవు? వాటిని నెరవేర్చుట ఎందువలన అంత ప్రాముఖ్యము?**

## గురువారం మే 7

## తన ప్రజలను రక్షించమని మోషే దేవునికి మొర పెట్టెను (నిర్గమ 32:31,32)

**నిర్గమ 32:31,32 చదువుడి. మోషేను గూర్చిన ప్రార్థనను గురించి ఈ వాక్యాలు మనకు ఏమి బోధించుచున్నవి?**

ఇశ్రాయేలీయులకుసహాయము కొరకు మోషే మరల మరల దేవుని యొద్దకు వెళ్ళుచున్నాడు. ఇశ్రాయేలు ప్రజలు త్రాగుటకు నీళ్లు లేనందున మోషే దేవుని యొద్దకు మొరపెట్టుటకు వెళ్లెను. (నిర్గమ 15:25, నిర్గమ 17:2-6) మరియు వారు ఆకలిగొనిరి. (సంఖ్యా 11:21,22) ఇశ్రాయేలీయులకు ఇంకను ఏమి చేయాలో తోచని మోషేకు కోపము వచ్చి దేవుని యొద్దకు వెళ్ళెను. (సంఖ్యా 11:11-15)

ఇజ్రాయేలీయులు దేవుని యొక్క వాగ్దానమును అంగీకరించిన వెంటనే వారు ఒక బంగారు దూడను ఆరాధించిరి. తరువాత మోషే ప్రజలతో ఈ విధముగా చెప్పెను. ఏలయనగా మిమ్ము నశింపచేయవలెనని కోపపడిన యెహోవా కోపోద్రేకమును చూచి భయపడితిని. ఆ కాలమందును యెహోవా మనవి ఆలకించెను. (ద్వితీ 9:19) మిమ్మును నాశనము చేయుదునని దేవుడు చెప్పెను గనుక ఆవిధముగా చేయవద్దని నేను ప్రార్థన చేసితిని (ద్వితీ 9:25).

దేవుని పరిశుద్ధ మందిరములో ఆయన సేవ చేయుటకు దేవుడు లేవీని ఎన్నిక చేసినప్పుడు మోషే ఇశ్రాయేలీయులకు ఈ విధముగా చెప్పెను. " నేను మునుపటి వలె నలువది పగళ్లను నలువది రాత్రులును కొండమీద ఉండగా యెహోవా ఆకాలమున నా మనవి ఆలకించి నిన్ను నశింప చేయుట మానివేసెను. (ద్వితీ 10:10) దేవుడు మోషే యొక్క ప్రార్థనను ఆలకించెను.

దేవునిని బిగువుగా హత్తుకొనుటను గూర్చియు ప్రార్థన గూర్చియు మోషే నుండి మనము ఎన్నో విషయాలను నేర్చుకోవచ్చును.

మోషే దేవునిని గాఢముగా ప్రేమించి ఆయన ఎవరైయున్నాడని గ్రహించెను.

దేవుడు తాను ఎవరైయున్నాడో అని నిర్గమ 34:6లో మోషేకు చెప్పెను. " యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపా సత్యములు గల దేవుడైన యెహోవా"

కష్టకాలంలో దేవునికి తన రాజభక్తిని తెలియజేయుటయే కాకుండా మోషే చాలా ధైర్యవంతుడు అని నిరూపించుకొనెను.

వాగ్దాన దేశమునకు వెళ్లే మార్గమును, మోషే దేవుని శక్తియందు, ఆయన నడుపుదల యందు నమ్మకముంచెను. (నిర్గమ 33:13)

దేవుడు తన వాగ్దానమును జ్ఞాపకము చేసుకొనమని మోషే దేవునికి మొరపెట్టెను. (నిర్గమ 32:13)

దేవుడు తన ప్రజలకు చేసిన వాగ్దానాలు నెరవేర్చమని దేవునికి మొర పెట్టెను. (ద్వితీ 7:8)

గతకాలంలో దేవుడు మోషేను ఏ రీతిగా నడిపించెనో జ్ఞాపకము చేసుకొనెను (ద్వితీ 8:2)

మోషే చేసిన ప్రార్థనలకు దేవుడిచ్చిన సమాధానములను అతడు అంగీకరించెను

మనమేమి కావాలని కోరుకుంటామో దేవుడు అన్ని సమయాల్లో ఇవ్వకపోవచ్చు (ద్వితీ 3:23-29). అయితే మనము ఎడతెగక ప్రార్థించాలి. (లూకా 18:1-8)

**నీ ప్రార్థనలు ఎవరికి అవసరము? వారి కొరకు ఇప్పుడే నీవు ఎందుకు ప్రార్థించకూడదు?**

## శుక్రవారం మే 8

## అదనపు అధ్యయనము

మనము దేవునిని అమితముగా ప్రేమించుచున్నాము. కాబట్టి ఆయనకు మొఱపెట్టుకొనవలెను. గాఢముగా దేవునిని ప్రేమించినవుడు మన జీవితములో జరుగుచున్న అన్ని విషయాలు ఆయనతో పంచుకోవాలనే కోరిక మనలో కలుగుతుంది. మన సంతోషము, విజయాలు, దుఃఖములు, వేదనలు, ఇబ్బందులు అనుదిన అవసరాలన్నియు ఆయనతో పంచుకోవాలనే ఆశ మనకు కలుగును.

మన హృదయాలలో దేవునిని బహు సమీపముగా నిలువుకోవాలని అనుకొనవచ్చును. అయితే ఎప్పుడైనా ఎటువంటి హెచ్చరిక లేకుండాగానే సమస్యలు ఎదురైనప్పుడు దేవుని గూర్చి ఆలోచిస్తాము. మన అవసరాలు, ఆనందాలు, విచారాలు, లక్ష్యములు, భయాలు మొదలగు వాటి విషయమై దేవునితో పంచుకుంటాము. ఆ విధముగా పంచుకొనుట ద్వారా ఆయన అలసిపోడు. మన తల మీద వున్న వెంట్రుకల సంఖ్య ఆయన ఎరుగును. ఆయన బిడ్డలకు అవసరమైన అన్ని విషయాలను గూర్చి ఆయనకు తెలుసు. మనము పడుచున్న బాధలు మరియు శ్రమలను గూర్చి ఆయనకు మొరపెట్టుకున్నప్పుడు ప్రేమతో నిండిన దేవుని హృదయము చలించిపోవును. మనలను కలవరపెట్టే ప్రతి విషయమును దేవుని యొద్దకు తీసుకొనివెళ్లుము. అంతరిక్షములో ఆయా గ్రహములను నిలుపువాడు దేవుడే. భూమి మీద మరియు పరలోకములోను (ఆకాశములో) సంభవించే ప్రతి అంశము దేవుని స్వాధీనములో ఉన్నవి. మనకు సమాధానమును కలుగజేయు ఏ విషయమైనను ఆయనకు అది ప్రాముఖ్యమైనదే. ఆయన గమనించలేకపోవుటకు ఏ విషయము కూడా అతి సూక్ష్మమైనది కాదు. మన గత జీవితములో సంభవించిన ఘోరమైన అనుభవములను గూర్చి దేవునికి తెలుసు. దేవుడు మన ఏ సమస్యనైనను పరిష్కరించగలడు. మనకు సంభవించిన ప్రతి అంశము దేవునికి తెలుసు. మన విపత్తులు, వేదనలు ఆయనకు తెలుసు. మనలను సంతోషపెట్టే విషయమును గూర్చి ఆయనకు తెలుసు. నమ్మకముతో చేసిన ప్రార్థనను ఆయన ఆలకిస్తాడు. జీవితములో సంభవించే ప్రతి విషయము నందు దేవుడు తన ఆసక్తిని కనబర్చును. ప్రతి మనిషిలోను దేవుని ప్రేమతోను శక్తివంతముగా బాంధవ్యమును కలిగి యుండును. మనలో ప్రతి ఒక్కరినీ దేవుడు ప్రేమిస్తాడు. ఈ భూమి మీద నిన్ను ఒక్కడినే ఆయన కాపాడుచున్నట్లు దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు. ఈ భూమి మీద నిన్ను ఒక్కడినే ప్రేమించుచున్నట్లు యేసు నీ కొరకు మరణించెను. – ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు పుట 99, 100.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. ప్రార్థన గూర్చి నీవేమి ఆలోచించుచున్నావు? అదొక మనోహరమైన అనుభవమా? లేక అదొక చెడు అనుభవమా? ఈ విధముగా నీవు ఎందుకు ఆలోచిస్తున్నావు?
2. పైన దృష్టాంతముగా ఉదహరించిన విషయాన్ని చదువుడి, దానిలో ఏ భాగము నీ హృదయమును లోతుగా తట్టినది?
3. ఈ వారం దానియేలు, హానోకు, మోషేల యొక్క ప్రార్థనా జీవితమును గూర్చి చదువుకున్నాము. ఎవరి ప్రార్థనా జీవితము మీ హృదయమును గాఢముగా తట్టినది? ఆ విధముగా నీవెందుకు భావించుచున్నావు?

❋✶❋